

శ్రీముఖలింగంలో ఘనంగా లింగాభరణం

జలుమూరు: శ్రీముఖలింగంలో స్వామి చక్రతీర్థ స్నానాలు పూర్తయ్యాక లింగాభరణం జరిగింది. అర్చకులు, దేవదాయ సిబ్బంది గర్భగుడిలో ఉన్న స్వయంభూ లింగానికి నూతన వస్త్రాలు అలంకరించి తలపాగా పెట్టారు. అనంతరం మంగళహారతులిచ్చారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో 75 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 40,356 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అందులో ప్రథమ సంవత్సరం 20,389 మంది, ద్వితీయ సంవత్సరం 19,967 మంది ఉన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా స్పెషల్ ఆఫీసర్/డీవీఈఓ శివ్వాల తవిటినాయుడు, ఆర్ఐఓ ప్రగడ దుర్గారావు తెలిపారు.



వంశధార జల సంగీతం.. ఓంకార నాదం





ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్తున్న దృశ్యం

వంశధారలో భక్తకోటి నడుమ చక్రతీర్థ స్నానం (ఇన్‌సెట్లో) నంది వాహనంపై ఉత్సవమూర్తులు

గర్భగుడి వదిలి కదిలి వచ్చిన హరుడిని వంశధార గుండెగుడిలో పొదువుకుంది. చక్రతీర్థ స్నాన క్రతువుకు వచ్చిన ఆది దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికింది. నందివాహనంపై పార్వతీపరమేశ్వరులు ఆలయం నుంచి బయల్దేరుతుంటే.. నది నుంచి ఒక పాయ కోవెల గడప ముందుకు ప్రవహించి ఆగినట్టు భక్తజనమంతా ధార కట్టారు. జయజయధ్వానాలు పలుకుతూ దారంతా సందడి చేస్తూ ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మిరాయపల్లి రేవులో సంప్రదాయం ప్రకారం చక్రతీర్థ స్నానాలు జరిగాక.. స్వామిని తాకి పునీతమైన గంగలో మునిగి మైమరిచిపోయారు. శ్రీముఖలింగం క్షేత్రంలో శుక్రవారం త్రిశూల చక్రతీర్థ స్నానాలు స్వామి వైభవానికి చిహ్నంగా జరిగాయి. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి చొరవ తీసుకోవడం వల్ల ఆలయంలో దర్శనాలు కూడా సజావుగా జరిగాయి. – జలుమూరు/ఎల్ఎన్ పేట/ సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం

బడ్జెట్ టాక్

హామీలు నెరవేర్చేదెలా..



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేదు. బడ్జెట్‌లో రాష్ట్ర ఆదాయం పరిస్థితి హామీలు అమలు చేసేందుకు అనువుగా లేదు. సూపర్ సిక్స్ ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి.

– ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్, పూర్వపు వైస్ చాన్స్‌లర్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం

దగా బడ్జెట్



కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టిన మొదటి బడ్జెట్‌లో అన్ని వర్గాలను దగా చేసింది. భారీగా అప్పుల అంచనాలతో శాసనసభ ముందుకు తెచ్చిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది. సూపర్ సిక్స్ హామీలకు మంగళం పాడే విధంగా ఈ బడ్జెట్ ఉంది. సంక్షేమం పేరుతో కోతల నాటకానికి తెర తీసింది. ఇది ముమ్మాటికీ చంద్రబాబు మార్క్ దగా బడ్జెట్.

– ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

బడ్జెట్ నిరాశాజనకం



కూటమి బడ్జెట్ నిరాశాజనకంగా ఉంది. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి మాటే లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పీఆర్సీ, డీఏ బకాయిల ప్రస్తావనే లేదు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కూడా కేటాయించలేదు.

– బొడ్డేపల్లి మోహనరావు, సిటిజన్ ఫోరం కార్యదర్శి, న్యాయవాది

గోరంత కేటాయింపులు కొండంత ఆర్భాటం



రాష్ట్ర ప్రభుత్వం గోరంత కేటాయింపులకు కొండంత ఆర్భాటం చేస్తోంది. బడ్జెట్ మసి పూసి మారేడు కాయ చేసినట్టుగా ఉంది. తల్లికి వందనం పథకం కేటాయింపుల్లో లోపాలున్నాయి. మత్స్యకార భృతి విషయంలో మోసం జరిగింది. మహిళలను ఆదుకునే ప్రయత్నమేదీ లేదు.

– పిరియా విజయ, జెడ్పీ చైర్‌పర్సన్

కేటాయింపులు తక్కువ..



బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు చాలా తక్కువ. కొఠారీ కమిషన్ రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని సూచించినా 9.86 శాతం మాత్రమే కేటాయించడం బాధాకరం. కనీసం 20 శాతం నిధులైనా పెంచాలి. – తమ్మినేని చందనరావు, స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి

అంకెల గారడీ



రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే. ఏ శాఖకూ పూర్తి స్థాయిలో కాకుండా అరకొర కేటాయింపులతోనే సరిపెట్టారు. గత ప్రభుత్వాన్ని దూషించడానికే బడ్జెట్ సమావేశాల్ని వేదికగా ఎంచుకున్నారు. – నర్తు రామారావు, ఎమ్మెల్సీ

విస్మరించడం తగదు..

బడ్జెట్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను పూర్తిగా నిరాశకు గురిచేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు పట్టించుకోలేదు.

–జి.రమణ, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉద్యోగుల సంక్షేమం మరిచారు




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్‌లో ఉద్యోగుల సంక్షేమం మరిచారు. ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసింది. డీఏ, ఐఆర్‌ల ఊసే లేదు. కనీసం ఉద్యోగుల సరెండర్ లీవ్స్‌ను నగదుగా మార్చుకోవడం కూడా కుదరడం లేదు. – గురుగుబెల్లి భాస్కరరావు, ఏపీసీపీఎస్ ఈఏ జిల్లా అధ్యక్షుడు

రైతులకు ఒరిగేదేమీ లేదు

రూ. 3.22లక్షల కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు కంటి తుడుపుగానే ఉన్నాయి. జిల్లాలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వంశధార, తోటపల్లి, నారాయణపురం, ప్రాజెక్టుల పూర్తి ఎంత నిధులు కేటాయించారో చెప్పాలి. పశువైద్య విద్యార్థులు 25 రోజులుగా సమ్మె చేస్తుంటే వారి గురించి పట్టించుకోనేలేదు. ఈ బడ్జెట్ ఉత్తరాంధ్రకు మొండి చేయి చూపించింది.

– బుడితి అప్పలనాయుడు, ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు

నిరుద్యోగులకు మొండిచేయి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు ప్రత్యేకంగా ఎలాంటి కేటాయింపులు లేవు. ఎన్నికల ముందు లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కూటమి ఈ వార్షిక సంవత్సరానికి పైసా కేటాయించకపోవడం దారుణం. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి కోసం అసలు ప్రస్తావనే లేదు. యువతను మోసం చేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవు.

– ఎంపీ స్వరూప్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉత్తరాంధ్ర జోనల్ అధ్యక్షుడు

సిక్కోలు చెవిలో పద్దు తిరుగుడు పువ్వు



కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక గత ఏడాది మొదటిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టాయి. ఆ బడ్జెట్‌లో వంశధార పనులకు రూ.63.50 కోట్లు కేటాయించారు. కానీ విడుదల చేసిన మొత్తమెంతో తెలుసా..? కేవలం రూ.కోటి. ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. ఇలా గత బడ్జెట్ కేటాయింపులన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప.. డబ్బులు రాలేదు. అంతలోనే ప్రభుత్వం తాజాగా మరోసారి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ పద్దును కూడా అరచేతిలో వైకుంఠం చూపించేలాగా తయారు చేశారు. కానీ జిల్లాలోని కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులను మాత్రం విస్మరించారు. విద్యాసంస్థలపైనా చిన్న చూపు చూశారు. సంక్షేమానికి కోతలు కోసి సామాన్యుడికి వాత పెట్టారు. అంకెలు చూపించి సిక్కోలు చెవిలో 'పద్దు' తిరుగడు పువ్వు పెట్టడానికి ప్రయత్నించారు.

- అంకెల గారడీని తలపిస్తున్న రాష్ట్ర బడ్జెట్
- గత బడ్జెట్ కేటాయింపులే విడుదలకు నోచుకోని వైనం
- ఇరిగేషన్ ప్రాజెక్టులకు అరకొర నిధులు
- జిల్లాలోని కీలక ప్రాజెక్టులకు మొండి చేయి
- విద్యా సంస్థలపై చిన్నచూపు
- సంక్షేమానికి కోతలు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పద్దు తెచ్చింది. అయితే గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు, విడుదలైన నిధులు పరిశీలించిన వారికి కొత్త కేటాయింపులపై ఏ మాత్రం నమ్మకం కుదరడం లేదు. మాటలు చెప్పడం.. ఆనక మర్చిపోవడం టీడీపీ నైజమన్న సంగతి అందరికీ తెలిసిందే. గత బడ్జెట్ దాన్ని నిరూపించింది. దీని వల్ల కొత్త బడ్జెట్ విశ్వసనీయత కోల్పోయింది.

ఇరిగేషన్.. ఇరిటేషన్



- కూటమి అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లో వంశధార ప్రాజెక్టు స్టేజ్–2 ఫేజ్–2కు కేవలం రూ.కోటి బిల్లు చేసింది. ఇరిగేషన్‌పై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనం.
- గత బడ్జెట్‌లో రూ.63.50కోట్లు చూపిస్తే కేవలం రూ.కోటి మాత్రమే చెల్లింపులు చేసింది.
- తాజాగా బడ్జెట్‌లో రూ.182.52 కోట్లు మేర కేటాయింపులు చేయడంతో అనుమానాలు నెలకొన్నాయి.
- మహేంద్ర తనయ ప్రాజెక్టు విషయంలో కూడా కూటమి ప్రభుత్వం గతసారి నిర్లక్ష్యం చూపించింది. తాజా బడ్జెట్‌లో రూ.90.60కోట్లు కేటాయించింది.
- ఇక వంశధార స్టేజ్–1 పనులకైతే గత బడ్జెట్‌లో రూ.కోటి వరకు విడుదల చేయాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ బడ్జెట్‌లో ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదు. దీంతో ఈ ప్రాజెక్టు పనులపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

చదువుపై ఉందా శ్రద్ధ..?



- జిల్లాలోని కీలకమైన బీఆర్ఏయూకి గత బడ్జెట్‌లో కేటాయించిన సొమ్ములు ఇవ్వలేదు. రూ.కోటి వరకు కోత పెట్టారు.
- ఇప్పుడు రూ.8.50కోట్లు మేరకు కేటాయించారు. వస్తాయో రావో అన్న మాట పక్కన పెడితే ఈ డబ్బులు ఎందుకూ సరిపోవు.
- ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. గత బడ్జెట్‌లో చేసిన కేటాయింపులకు మోక్షం కలగకపోగా, ఈసారి బడ్జెట్‌లో రూ.36కోట్లు అవసరమైతే.. నాలుగు ట్రిపుల్ ఐటీలకు కలిపి ప్రభుత్వం రూ.94.73కోట్లు కేటాయింపులు చేసింది. ఇందులో మనకు రూ.20 కోట్లు వస్తుందని అంటున్నారు. కానీ అవి చాలీచాలని నిధులే. ఆ డబ్బుతో క్యాంపస్ నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం లేదు.
- ఆమదాలవలస నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్, వెటర్నరీ పాలిటెక్నిక్, హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్‌లకు కూడా ఈ బడ్జెట్‌లో నిధుల ప్రస్తావన లేదు.

కీలక ప్రాజెక్టులకు మొండిచేయి

- జిల్లాలో నిర్మాణమవుతున్న కీలక ప్రాజెక్టులైన మూలపేట పోర్టు, బుడగట్ల పాలెం ఫిషింగ్ హార్బర్, మంచినీళ్లపేట జెట్టీలకు నిధుల కేటాయింపులపై స్పష్టత లేదు.
- రాష్ట్రంలో ఉన్న పోర్టులు, ఎయిర్‌పోర్టులకు కేవలం రూ.650కోట్లు కేటాయించడంతో అందులో మన జిల్లాలోని నిర్మిస్తున్న మూలపేట పోర్టుకు, కొత్తగా ప్రతిపాదించిన ఎయిర్‌పోర్టుకు ఎంత మేర నిధులు వస్తాయో ఎవరికీ తెలీడం లేదు.
- ఇక రోడ్ల నిర్మాణాలకు, గృహ నిర్మాణాలకు నిధులు కూడా అరకొరగానే ఉన్నాయి. పల్లె పండుగ పేరుతో మొదలు పెట్టిన రోడ్లే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. పనులు ముందుకు సాగడం లేదు.

సంక్షేమానికి అత్తెసరే..




జిల్లాలో జరిగే అభివృద్ధి పనులకే కాదు సంక్షేమ కార్యక్రమాలకు అరకొరగానే నిధులు కేటాయింపులు చేసింది. తల్లికి వందనం, మత్స్యకార భరోసా, రైతు భరోసా, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకాలకు అత్తెసరు నిధులు కేటాయించింది. ఒకవేళ అమలు చేస్తే లబ్ధిదారులను భారీగా కుదించేసేలా కనబడుతోంది. ఇక, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీతో రూ.10లక్షల రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి తదితర హామీలను గాలికొదిలేసింది. బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన చేయలేదు.

- వంశధార స్టేజ్–2 ఫేజ్–2కు 2025–26లో బడ్జెట్ ప్రతిపాదనలు : రూ.191.32కోట్లు
  బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం చేసిన కేటాయింపులు: రూ.182.52కోట్లు
- మహేంద్ర తనయ ప్రాజెక్టుకు 2025–26లో బడ్జెట్ ప్రతిపాదనలు: రూ.167.68కోట్లు
  బడ్జెట్‌లో కేటాయింపులు : రూ.90.60కోట్లు
- స్టేజ్–1 పనులకు 2025–26లో బడ్జెట్ ప్రతిపాదనలు: రూ. 20కోట్లు
  బడ్జెట్‌లో కేటాయింపులు : 0
- 2025–26లో ఎడమ కాలువ నిర్వహణ

తాజా బడ్జెట్‌లో కేటాయింపులు

బడ్జెట్ ప్రతిపాదనలు : రూ. 2.03కోట్లు
బడ్జెట్‌లో కేటాయింపులు : రూ. వెయ్యి

- 2025–26లో కుడి కాలువ నిర్వహణ బడ్జెట్ ప్రతిపాదనలు : రూ. కోటి
  బడ్జెట్‌లో కేటాయింపులు : రూ.25లక్షలు
- నాగావళి కరకట్టల పనులకు బడ్జెట్ ప్రతిపాదనలు : రూ. 15.36కోట్లు
  బడ్జెట్‌లో కేటాయింపులు : నో క్లారిటీ
- వంశధార కరకట్టల పనులకు బడ్జెట్



ప్రతిపాదనలు : రూ. 22.30కోట్లు
బడ్జెట్‌లో కేటాయింపులు : నో క్లారిటీ

- వంశధార కరకట్టల పనులకు బడ్జెట్ ప్రతిపాదనలు : రూ. 22.30కోట్లు
  బడ్జెట్‌లో కేటాయింపులు : నో క్లారిటీ

6న చలో విజయవాడ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు విస్మరించిందని ఏపీ మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతి రావు అన్నారు. ఈ మేరకు ఈ నెల 6న అసెంబ్లీని ముట్టడిస్తామని, చలో విజయవాడను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరికీ కనీస వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

డొక్కరి రాజేష్ కుటుంబానికి రూ. 5లక్షల రివార్డు



సంతబొమ్మాళి: మండలంలోని చెట్లతాండ్ర గ్రామానికి చెందిన వీర జవాన్ డొక్కరి రాజేష్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు రివార్డు ప్రకటించింది. గత ఏడాది జూలై 15న జమ్ము కాశ్మీర్, దొడా జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో డొక్కరి రాజేష్ గాయాల పాలై కొద్ది రోజులు చికిత్స పొంది అనంతరం మరణించారు. ఈ మేరకు డొక్కరి రాజేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు రివార్డును ప్రకటిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

● ప్లాస్టిక్ భూతం



భూతమొకటి ఊరూరా తిరుగుతోంది. తనకు అంతమే లేదని చెబుతూ భూమి తల్లిని తెగ ఇబ్బంది పెడుతోంది. జనం తెలుసుకుంటే తప్ప తన ఆయుష్షు తరగదనే ధీమాలో ఉంది. దాని పేరే ప్లాస్టిక్. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నందిగాం మండలంలోని నర్సిపురం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి లావేటి దిలీప్ ఇలా ప్లాస్టిక్ భూతం వేషం కట్టి అందరినీ ఆలోచింపజేశాడు. పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో ఈ వేషం కట్టాడు. – నందిగాం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942 - 270919.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2) / 8(6) ప్రకారం)

వీరినుండి :
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దిగువ వారికి :

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్దిష్ట వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన్న బకాయిని చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం స్థిరాస్తులను దిగువ తెలిపిన తేదీలలో లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తులను విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

ఋణగ్రహీతలు / సహ-హామీదారులు/ హామీదారులు మరియు షెడ్యూలు ఆస్తి వివరములు

1 హరిపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 9137129621

ఋణగ్రహీతల యొక్క పేర్లు: 1. శ్రీ కొనారి పాపారావు, తండ్రి : లేటు కె. గడ్డియ్య, ఇ.నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532218 (మరణించినారు). 2. శ్రీమతి కొనారి నిర్మల, భర్త : కొనారి పాపారావు (లేటు), ఇ.నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532218 (సహ-దరఖాస్తుదారు). 3. శ్రీ కె. గణేష్ (మైనర్), తండ్రి : కొనారి పాపారావు (లేటు), ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు తల్లి : శ్రీమతి కొనారి నిర్మల, ఇ.నెం.11-97, రెయ్యిపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532218 (మరణించిన వారి చట్టరీత్యా వారసులు).

డిమాండ్ నోటీసు తేదీ : 25-09-2023 — స్వాధీనత నోటీసు తేదీ : 24-01-2024

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరు మండలం, రెయ్యిపాడు గ్రామం & పంచాయితీ, సర్వే నెం.111/2 లోని 171.11 చ॥గ॥లు లేదా 1540 చ॥అ॥ల విస్తీర్ణం గల భూమి అందు డోర్ నెం.1-67తో గల జి.ఎఫ్. భవనం శ్రీ కొనారి పాపారావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : కొనారి మల్లేశు గారి ఖాళీ స్థలం, పడమర : శూల మునలయ్య గారి స్థలం, ఉత్తరం : కొనారి మల్లేశు గారి స్థలం మరియు ఆర్ & బి రోడ్డు, దక్షిణం : కొనారి రామారావు, కామయ్య మొ॥ వారి స్థలం.

2 ఋణగ్రహీతల యొక్క పేర్లు: 1. శ్రీ తలగాన తారకేశ్వరరావు, తండ్రి : టి. వల్లయ్య, డోర్ నెం.135, మెయిన్ వీధి, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532243. 2. శ్రీ తలగాన వల్లయ్య, తండ్రి : టి. పాపయ్య (లేటు), డోర్ నెం.135, మెయిన్ వీధి, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532243. 3. శ్రీ కొర్రాయి నాగరాజు, తండ్రి: కొర్రాయి నారాయణ, 96-1-114, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532243.

డిమాండ్ నోటీసు తేదీ : 09-08-2023 — స్వాధీనత నోటీసు తేదీ : 19-01-2024

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, సువర్ణపురం గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.25/10 లోని 100 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి & నివాస భవనం (క్రింది అంతస్తు) తలగాన వల్లయ్య, తండ్రి : టి. పాపయ్య లేటు గారికి చెందినది. హద్దులు : తూర్పు : కొర్రాయి లోలాక్షి గారి స్థలం, పడమర : బతకల వెంకటరావు గారి స్థలం, ఉత్తరం : వీధి రోడ్డు, దక్షిణం : రోడ్డు.

3 UMFB బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 9321705131

ఋణగ్రహీతల యొక్క పేర్లు: 1. మెస్సర్స్ కల్కి స్టోన్ క్రషర్, ప్రొప్రయిటర్ : శ్రీ వంకల అంజనేయులు, తండ్రి : కృష్ణమ్మ (లేటు), యూనిట్ చిరునామా: సర్వే నెం.71/1, శనివాడ గ్రామం, శ్రీకాకుళం మండలం, జిల్లా - 532401. 2. శ్రీ వంకల అంజనేయులు, తండ్రి: కృష్ణమ్మ, డి.నెం.4-16, తంగివానిపేట, పెద్దపాడు, శ్రీకాకుళం - 532401. 3. శ్రీ వంకల అశోక్, తండ్రి : వంకల అంజనేయులు, డి.నెం.4-16, తంగివానిపేట, పెద్దపాడు, శ్రీకాకుళం - 532401.

డిమాండ్ నోటీసు తేదీ : 18-11-2024 — స్వాధీనత నోటీసు తేదీ : 05-02-2025

స్థిరాస్తి వివరములు: ఆస్తి-1: శ్రీకాకుళం, శనివాడ పంచాయితీ & గ్రామం వద్ద సర్వే నెం.71-1 లోని 0.70 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి శ్రీ వంకాల అంజనేయులు గారికి చెందినది. హద్దులు: తూర్పు : శ్రీ వంకల అంజనేయులు గారి భూమి కొంతమేర & శ్రీ ఉంగటి శ్రీరాములు గారి భూమి, దక్షిణం : శ్రీ ఉంగటి అప్పలరాములు గారి భూమి, పడమర: శ్రీ వంకల అంజనేయులు గారి భూమి, ఉత్తరం : శ్రీ వంకల అంజనేయులు గారి భూమి.

ఆస్తి-2: శ్రీకాకుళం, శనివాడ పంచాయితీ & గ్రామం వద్ద కొత్త సర్వే నెం.72-4 & పాత సర్వే నెం.411/1 లోని 0.71 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి శ్రీ వంకాల అంజనేయులు గారికి చెందినది. హద్దులు: తూర్పు : శ్రీ వంకల అంజనేయులు గారి భూమి, దక్షిణం : శ్రీ చింటు ముత్యాలు, మునలయ్య గార్ల భూములు, పడమర : శ్రీ చింటు ముత్యాలు, మునలయ్య గార్ల భూములు, ఉత్తరం : శ్రీ చింటు ముత్యాలు, మునలయ్య గార్ల భూములు.

ఆస్తి-3: శ్రీకాకుళం, శనివాడ పంచాయితీ & గ్రామం వద్ద సర్వే నెం.71-1 లోని ఎ.1.05 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి శ్రీ వంకాల అంజనేయులు గారికి చెందినది. హద్దులు: తూర్పు : కొండ, దక్షిణం : హక్కుదారు- ఉంగటి తవుడు గారి భూములు, పడమర : శ్రీ బంటుపల్లి తవుడు గారి భూములు, ఉత్తరం : కొండ.

తేది : 28-02-2025 — సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం : శ్రీకాకుళం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా